RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :01 సంచిక :01 పేజీలు : 6 శనివారం31 మే 2025

## అర్హులకే సంక్షేమ పథకాలు అందాలి




మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకే అందాలని, ఎట్టి పరిస్థితుల్లో అనర్హులను ఎంపిక చేయవద్దని వ్యవసాయశాఖ మంత్రి, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు.అందరి సహకారంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాను సర్వతోముఖాభివృద్ధి చేయాలన్నారు. నల్లగొండ జిల్లా వ్యవసాయం, రాజకీయాలకు ఎంతో ప్రాధాన్యం ఉందని అన్నారు. ఎస్ఎల్‌బీసీ పూర్తయితే గ్రావిటీ ద్వారా నీటిని తీసుకోవచ్చన్నారు. క్షేత్రస్థాయిలో పథకాల అమలులో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా అధికారు లు వెంటనే కలెక్టర్లకు తెలపాలన్నారు.రాష్ట్రంలో అన్ని జిల్లా ల్లో ఏఈవోల కొరత ఉందన్నారు. నల్లగొండ జిల్లాకు అదనంగా ఏఈవోలు కావాలని మంత్రి వెంకట్‌రెడ్డి చేసిన విజ్ఞ ప్తి మేరకు ఏఈవోలను నియమించుకునే అధికారం కలెక్టర్ల కు ఇచ్చామని, వెంటనే అవసరమైనంత మంది ఏఈవోల ను నియమించుకుని అనుమతి కోసం ప్రభుత్వానికి నివేది క పంపాలన్నారు.

## హరీష్-ఈటల ఎందుకు కలిశారు?




మన సాక్షి గొంతుక డెస్క్ కాళేశ్వరం కమిషన్ ఎదుట వీరంతా కూడా హాజరవుతారని వార్తలు వస్తున్న నేపథ్యంలో తెలంగాణ రాజకీయాలలో సంచలనం నెలకొంది. అయితే దీనికంటే ముందు ఇటీవల ఎర్రవల్లి లోని తన వ్యవసాయ క్షేత్రంలో హరీష్ రావుతో కెసిఆర్ భేటీ అయ్యారు.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్.. ఇంతకీ ఆయన వెల్లడించిన విషయాలు ఏంటంటే..నాటి ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన ఈటెల రాజేందర్ కు కూడా కాళేశ్వరం కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో మొన్న షామీర్ పేట లోని ఓ వ్యవసాయ క్షేత్రంలో హరీష్ రావు, ఈటల రాజేందర్ రహస్యంగా కలుసుకున్నారని పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు.. అనంతరం వాళ్ళిద్దరూ కేసీఆర్ తో మాట్లాడారని విమర్శించారు. కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరయ్యే ముందు వారిద్దరు అనేక విషయాలు చర్చించుకున్నారని.. అత్యంత రహస్యంగా ఈ భేటీ జరిగిందని.. నాడు కాళేశ్వరం ఎత్తిపోతల పథకం నిర్మాణంలో అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడ్డారని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. వారిద్దరు పైకి ప్రత్యర్థులుగా కనిపిస్తున్నారని.. కానీ లోపల మాత్రం ఒకటేనని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ”



## ఖరీఫ్ రైతులకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్

మన సాక్షి గొంతుక డెస్క్ రైతులకు ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ ప్రారంభం వేళ శుభవార్త చెప్పింది.వేసవికాలంముగిసిపోయి ం నైరుతి రుతుపవనాలు పలకరిస్తున్న వేళ ఖరీఫ్ పంటలకు సిద్ధమవుతున్న రైతుల కోసం ఓ కీలక పథకానికి సంబంధించిన నిధుల్ని విడుదల చేసింది.సకాలంలో పంటలు వేసుకునేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు

## రాముడి బాటలోనే మా ప్రభుత్వం



మన సాక్షి గొంతుక డెస్క్ పహల్గాం దారుణానికి ప్రతీకారంగా ఉగ్రశిబిరాలను ధ్వంసం చేస్తానని గత పర్యటనలో హామీ ఇచ్చానని.. దానిని నెరవేర్చాకే ఇప్పుడు తిరిగి బిహార్ వచ్చినట్లు ప్రధాని మోదీ తెలిపారు.రాముడి బాటలో ఒక్కసారి వాగ్దానం చేస్తే.. దానిని నెరవేర్చి తీరతాం. ఇదే సరికొత్త భారత్ విధానం. పహల్గాంలో ఉగ్రదాడి జరిగింది. మన అమాయక ప్రజలు హత్యకు గురయ్యారు. ఒకరోజు తర్వాత నేను బిహార్ (ఏప్రిల్ 24న) పర్యటనకు వచ్చాను. పాక్‌లోని ఉగ్రవాదుల ప్రధాన కార్యాలయాలను ధ్వంసం చేస్తానని ఈ గడ్డపై నుంచి దేశానికి హామీ ఇచ్చాను. నా వాగ్దానాన్ని నెరవేర్చాకే ఇప్పుడు బిహార్‌లో అడుగుపెట్టాను.పాకిస్థాన్ మన మహిళల సిందూరం శక్తిని చవిచూసింది. పాక్ ఆర్మీ నీడలో తాము సురక్షితంగా ఉంటామని ఉగ్రవాదులు భావించారు. మనం ఆ దేశ సైన్యాన్ని మోకాళ్లపై కూర్చోబెట్టాం. మనం వారి ఎయిర్ బేస్‌లను, మిలిటరీ స్థావరాలను నిమిషాల్లోనే ధ్వంసం చేశాం. ఆపరేషన్ సిందూర్ మన అమ్ములపొదిలో కేవలం ఒక బాణం మాత్రమే అని పాక్ తెలుసుకోవాలి. ఉగ్రవాదంపై మన యుద్ధం ముగియలేదు.. నెమ్మదించలేదు. మరోసారి ఉగ్రదాడి జరిగితే.. ఈసారి ఆ పాము తలే ధ్వంసమవుతుంది” అని ప్రధాని మోదీ వెల్లడించారు.

## చంద్రబాబు హైదరాబాద్ ను డెవలెప్ చేశారా



మన సాక్షి గొంతుక డెస్క్ చంద్రబాబు వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. ఆంధ్రా మహానాడు లో తెలంగాణ ముచ్చటెందుకు అని ఆయన ప్రశ్నించారు.2004 తోనే తెలంగాణలో చంద్రబాబు చరిత్ర ముగిసిందన్న జగదీశ్ రెడ్డి హైదరాబాద్ అభివృద్ధి అయన వల్లనే జరిగిందంటే నవ్వొస్తుందని అన్నారు.

## ఇంటి కిటికీలో నుంచి నోట్ల వర్షం



మన సాక్షి గొంతుక డెస్క్ ఒడిశాలోని భువనేశ్వర్‌లో రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖలో రోడ్ ప్లాన్ చీఫ్ ఇంజనీర్‌గా బైకుంత నాథ్ సారంగి అనే వ్యక్తి ఉద్యోగం చేస్తున్నారు.ఆయనకు చెందిన 7 ప్రాంతాలపై శుక్రవారం (మే 30) విజిలెన్స్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడిలో అతడి నివాసం నుంచి రూ.2 కోట్లకు పైగా నగదును స్వాధీనం చేసుకున్నారు. అవినీతి, అక్రమ ఆస్తుల కేసులో ప్రభుత్వం జరిపిన ఈ దాడిలో లెక్కకు మించి ఆస్తులు బయటపడ్డాయి. దీనిపై దర్యాప్తు జరుగుతోంది.ఒడిశాలోని అంగుల్, భువనేశ్వర్, పిపిలి (పూరి) లోని ఏడు ప్రదేశాలలో ఏకకాలంలో జరిపిన దాడుల్లో విజిలెన్స్ విభాగం దాదాపు రూ.2.1 కోట్ల నగదును స్వాధీనం చేసుకుంది. ముందే విషయం తెలుసుకున్న సారంగి.. విజిలెన్స్ అధికారులు వచ్చేసరికి తన ఫ్లాట్ కిటికీలోంచి రూ.500 నగదు కట్టలను వీధిలోకి విసిరి పారవేసేందుకు ప్రయత్నించాడు.అనంతరం సాక్షుల సమక్షంలో ఆ నోట్ల కట్టలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అంగుల్‌లోని సారంగి నివాసంలో రూ.1.1 కోట్లు, భువనేశ్వర్ ఫ్లాట్‌లో మరో కోటి రూపాయలు దొరికాయి.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# కొండగట్టు అంజన్న హుండీ లెక్కింపు



మన సాక్షి గొంతుక/మల్యాల మల్యాల మండలం ముత్యంపేట కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి హుండీ శుక్రవారం ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఆధ్వర్యములో శ్రీ లలిత సేవా ట్రస్ట్ వారిచే ( 12 ) హుండీలు లెక్కించగా 24 రోజులకు హుండీ ఆదాయం రూ 1,00,95,392.00 వచ్చినట్లు అలాగే విదేశీ 44 నోట్లు హుండీ లలో వచ్చిన మిశ్రమ బంగారం , వెండి తిరిగి బ్యాగులో కు సిలు వేసి హుండీ లో భద్రపరిచారు.హుండీ లెక్కింపు పర్యవేక్షణదికారిగా యం. రాజమొగిలి పరిశీలకుల వ్యవహరించారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో ప్రధాన అర్చకులు రామకృష్ణ, స్థానాచార్య కపిందర్ స్వామి, ఆలయ పర్యవేక్షలు డి.సునీల్ కుమార్, యన్.చంద్రశేఖర్, జి.హరిహరనాథ్, ఆలయ సిబ్బంది, ఏ ఎస్ ఐ శ్రీనివాస్, హెూంగార్డు లో సెక్యూరిటీ సిబ్బంది, మహిళ కానిస్టేబుల్ పాల్గొన్నారు.





## శంషాబాద్ ఆర్.జి పోలీస్ స్టేషన్‌లో ఏసిపిని కలిసిన బీజేపీ నేత నందకిషోర్ గుప్తా

### శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేత ఎ శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖకు పూర్తి మద్దతు

శంషాబాద్, మే 29 (మన సాక్షి గొంతుక:శంషాబాద్ ఆర్.జి పోలీస్ స్టేషన్‌లో కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఏసీపీని బీజేపీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు, బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నందకిషోర్ గుప్తా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన శాలువాతో సత్కారం చేసి, పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా నందకిషోర్ గుప్తా మాట్లాడుతూ "శంషాబాద్ ప్రాంతంలో శాంతి భద్రతల పరిరక్షణకు కొత్త ఏసీపీ పని తీరు ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని కోరుకుంటున్నాను. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పోలీస్ వ్యవస్థ పని చేయాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను," అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఏసీపీ మాట్లాడుతూ "ప్రజల భద్రత మా ప్రథమ కర్తవ్యంగా ఉంటుంది. చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తాము. శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం. ప్రజల సహకారంతో న్యాయం అందించే దిశగా ముందుకు సాగుతాం," అని హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎం.డి. సైదుద్దీన్, జగదీష్, శ్రీనివాస్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ సీఐ కి వినతి పత్రం ఇస్తున్న బెల్ట్ షాప్ యాజమాన్యం



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:వైన్స్ షాప్ యాజమాన్యం ఆధ్వర్యంలో బెల్ట్ షాపులపై ఎక్సైజ్ శాఖ దాడులురూ.10 ఎక్కువ అమ్మినా గుర్రంపోడు లోనే కొనాలని అధికారుల హుకూం మాకు ఎమ్మార్పీ రేటుకి ఎక్కడ ఇస్తే అక్కడే కొంటాం అంటున్న బెల్టు షాపు యజమానులు.గత వారం రోజులుగా నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలంలో ఎక్సైజ్ పోలీసులు బెల్ట్ షాపులపై వరుస దాడులు నిర్వహిస్తున్నారు. బెల్ట్ షాపుల్లో అధిక ధరలకు మద్య విక్రయిస్తున్నారనే కారణంగా దాడులు నిర్వహిస్తున్నామని చెప్తున్నప్పటికీ వాస్తవ పరిస్థితులు మాత్రం అందుకు విరుద్ధంగా ఉన్నాయి. మండలంలోని మూడు వైన్ షాపులు సిండికేట్ గా మారి ఎమ్మార్పీ రేటు కంటే ఒక్కో కోటర్, బీరుకి రూ 10, ఫుల్ బాటిల్ కి 100 నుండి 150 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్న నేపథ్యంలో బెల్ట్ షాపు యజమానులు ఇతర మండలాల నుండి మద్యం కొనుగోలు చేసి విక్రయిస్తున్నారని సమాచారం. ఎమ్మార్పీ రేట్ కంటే అధిక ధరలకు మద్య విక్రయిస్తుండడంతో మద్యం కొనుగోళ్ళు తగ్గిన నేపథ్యంలో గుర్రంపాడ్ వైన్స్ షాపుల యజమానులు వెంట ఉండి ఎక్సైజ్ శాఖ అధికారులతో దాడులు చేయిస్తున్నారని బెల్ట్ షాపు యజమానులు ఆరోపిస్తున్నారు. ఎమ్మార్పీ ధరకు మద్యం విక్రయిస్తే మేము బయట మండలాల నుండి మద్యం తెచ్చే అవకాశం లేదని వారంటున్నారు.ఇదే విషయమై శుక్రవారం నాంపల్లి ఎక్సైజ్ శాఖ అధికారులకు బెల్టు షాపు యజమానులు గుర్రంపోడు మండలంలో అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారని, అడిగిన మద్యం బ్రాండ్లను ఎమ్మార్పీ ధరలకు ఇవ్వడం లేదని ఎక్సైజ్ సీఐ కి వినతిపత్రం అందివ్వడం జరిగింది. దీంతో స్పందించిన సీఐ ఎంఆర్పి ధరలకు మద్యం విక్రయించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.నాంపల్లి ఎక్సైజ్ శాఖలో గత ఏడేళు ్గా విధులు నిర్వహిస్తున్న ఓ కానిస్టేబుల్ మామూల్లకు అలవాటు పడి మద్యం దందాలో వైన్స్ షాపు యజమానులతో చేతులు కలిపినట్టు,పై అధికారులు వైన్స్ షాపుల్లో మద్యం పరిశీలనకు వచ్చేముందు సమాచారం ఇస్తున్నట్టు ఆరోపణలు విపిస్తున్నాయి.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన బి ఆర్ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు రమావత్ రవి నాయక్

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం ఈశ్వర్ నగర్ గ్రామ వాస్తవ్యులు మునావత్ రాజ్యా నాయక్ బికు దంపతుల కుమారుడు సాగర్ జ్యోతి లా రిసెప్షన్ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బి ఆర్ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు రమావత్ రవి నాయక్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాగేశ్వరరావు నాయక్ సుక్యా నాయక్ బాలు నాయక్ పవన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## నిశ్చితార్థ వేడుకలో పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం,హాలియ మున్సిపాలిటీ వాస్తవ్యులు అయినటువంటి బాలాజీ రైస్ మిల్ ఇండస్ట్రీస్ అధినేత చిట్టిప్రోలు కరుణసాగర్- శ్రీదేవి ఆహ్వానం మేరకు నిశ్చితార్థ వేడుకలో ముఖ్య అతిథిగా హాజరై కాబోయే వధూవరులు శ్రీ లేఖ-షణ్ముఖ మురళి లను ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండన్నతదనంతరం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగా రెడ్డి ని శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది తో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, వజ్రతేజ రైస్ మిల్ అధినేత చిట్టిప్రోలు యాదగిరి,వరుడు తండ్రి రామ సుబ్బారావు ,బుసిరెడ్డి మట్టా రెడ్డి,షేక్ ముస్తాఫ,షేక్ అబ్దుల్ కరీం,గజ్జల శివారెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి,ఇస్రం లింగస్వామి మరియు వధూవరుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## ఎవరికైనా ఈ లక్షణాలుంటే పరీక్షలు తప్పనిసరి:



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి కరోనా మళ్లీ విజృంభిస్తున్న వేళ ప్రజలంతా జాగ్రత్తగా ఉంటే దాన్ని జయించొచ్చని జనరల్ ఫిజీషియన్ డా. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని గాయత్రి హాస్పిటల్ లో డా. శ్రీనివాస్ రెడ్డి శనివారం విలేకరులతో మాట్లాడుతూ కరోనా సోకితే జలుబు, దగ్గు, జ్వరం, గొంతు, ఒళ్లు నొప్పులు, ఆయాసం, బలహీనత, విరేచనాల వంటి లక్షణాలుంటాయని తెలిపారు. లక్షణాలుంటే పరీక్షలు చేయించుకోవాలన్నారు. బిపి, షుగర్, కిడ్నీ, గుండె జబ్బులను నియంత్రణలో ఉంచుకోవాలని డాక్టర్ సూచించారు.



## చలో..వరంగల్ కదలిరండి...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక మే 30 హైదరాబాద్ ఆత్మకూరు మండలం నీరుకుల్లా గ్రామంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమా వేశం ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల అధ్యక్షులు నద్దునూరి రఘు మాదిగ అధ్యక్షతన, వహించగా, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న %వీ=రూ% రాష్ట్ర కార్యదర్శి ఆత్మకూరు మండల ఇన్చార్జ్ జిల్లెల్ల మురళి మాదిగ మాట్లాడుతూ, భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా భారత దేశ అత్యున్నత పౌర పురస్కారం పద్మశ్రీ అవార్డును అందుకొని రేపు వరంగల్ జిల్లాకు వస్తున్నాడు. మందకృష్ణ మాదిగ అన్నకి ఘన స్వాగతం పలకడం కోసం అధిక సంఖ్యలో రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో...ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు అండగా మోదీ ప్రభుత్వం....


### బిజెపి జిల్లా కార్యదర్శి ఇస్లావత్ శీను నాయక్...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక మే 30 హైదరాబాద్ అమ్రాబాద్ మండల కేంద్రంలో వివేకానంద విగ్రహం వద్ద భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పూలాభిషేకం చేసిన బిజెపి నాయకులు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా కార్యదర్శి ఇస్లావత్ శీను నాయక్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంవత్సరము రైతులకు మద్దతు ధర పెంచుతూ రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ ఖరీఫ్ రబ్బి పంటలకు మద్దతు ధర పెంచుతూ ఈ పంటకు రెండు లక్షల 70 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తూ అదేవిధంగా క్రాప్ లోన్ పై రాయితీ ప్రకటించిన సందర్భంగా రైతులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు అదే మాదిరిగా మన తెలంగాణలో అత్యధికంగా సాగు చేస్తున్న పత్తి పంటకు క్వింటాలుకు 589 రూపాయలు పెంచడంతో తెలంగాణ ప్రాంతాలలో ఉన్న సన్న చిన్న కారు రైతులకు సాగు నీరు వసతిలేని రైతులకు లబ్ధి చేకూరే విధంగా మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయం తెలంగాణ రైతుల పక్షాన సంతోషం వ్యక్తం చేస్తున్నారు అదేవిధంగా ఉన్నటువంటి తెలంగాణలో ఉన్నటువంటి ప్రభుత్వం అధికారులు రైతులకు నాణ్యమైన పత్తి విత్తనాలు ఇచ్చి రైతుల ముఖంలో చిరునవ్వు చూడడానికి సహకరించాలని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాంఅదే మాదిరిగా ప్రధానమంత్రి జన్ మన్ యోజన పథకం నుండి తెలంగాణ ప్రాంతంలో ఉన్నటువంటి ఆదివాసి చెంచు బిడ్డలకు ప్రతి ఒక్క కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలని సంకల్పంతో నరేంద్ర మోడీ గారు ఈ పథకాన్ని ఏర్పాటు చేయడం జరిగింది కావున అధికారులు ఎవరీ ప్రలోభాలకు తలగకుండా నిజమైన లబ్ధిదారులను గుర్తించి చెంచు బిడ్డల కండ్లలో ఆనందం చూడాలని మనవి చేస్తున్నాం భారతీయ జనతా పార్టీ తరపున రాబోయే రోజుల్లో ప్రతి చెంచుపెంట తిరిగి ఏ ఒక్క లబ్ధిదారునికి అన్యాయం జరిగిన అధికారుల పైన చర్యలు తీసుకునే అంతవరకు భారతీయ జనతా పార్టీ పోరాటం చేస్తుందని ప్రతి ఒక్కరికి ఇల్లు వచ్చేంతవరకు అండగా ఉంటుందని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో బిజెపి నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు అమ్రాబాద్ మాజీ అధ్యక్షులు గోలి రాజు కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు నోముల చంద్రయ్య గౌడ్ కిసాన్ మోర్చా సీనియర్ నాయకులు నోముల శంకర్ గౌడ్ ఎర్ర గిన్నెల వెంకటేష్ చారి కుందేల మహేష్ యాదవ్ కంచర్ల అజయ్ నాగరాజు యాదవ్ నోముల పరమేష్ ఎలిజాల గణేష్ ప్రశాంత్ రాకి శంకర్ గౌడ్ అక్షయ్ అరవింద్ యాదవ్ నోముల తిరుపతయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



మన సాక్షి గొంతుక/మల్యాల మల్యాల మండలం సర్వపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఆకుల బాబు కుమారుడు అనారోగ్యం కారణంగా మరణించడంతో స్థానిక నాయకులతో విషయం తెలుసుకున్న చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు పంపించగా మల్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్యాల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగరం తిరుపతి, నాయకులు నక్క అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇల్లు రాలేదని ఆత్మహత్య

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:ఇందిరమ్మ ఇల్లు రాలేదని తీవ్ర మనస్థాపంతో ఓ వ్యక్తి ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని చింతపట్ల గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, చింతపట్ల గ్రామానికి చెందిన దొడ్డి అశోక్ 44 సంవత్సరాలు. అతనికి భార్య ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ఇందిరమ్మ ఇళ్ళకు దరఖాస్తు చేసుకున్నాడు. అతనికి సొంత ఇల్లు లేకపోవడంతో ఇందిరమ్మ లిస్టులో పేరు వచ్చింది. చివరికి అతని పేరు లిస్టులో లేకపోవడంతో అతను తీవ్ర మనస్థాపానికి గురై, గ్రామంలో ఇండ్లు మంజూరైన వారు ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోసుకుంటున్నారు. అశోక్ పేరు లిస్టులో లేకపోవడంతో అతను ఆవేదనకు గురయ్యారు. తన ఇంట్లో తెల్లవారుజామున ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నా చావుకు కారణం ఇందిరమ్మ ఇల్లు రాకుండా చేసిన కాంగ్రెస్ నాయకులని , అతని చేతిపై రాసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం31
మే 2025

# ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి మంత్రివర్గంలో చోటు కల్పించాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డికి రంగారెడ్డి మంత్రివర్గంలో చోటు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పట్నం శివశంకర్ అధిష్టానాన్ని కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాలంటే అయనకు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. పదేళ్ల బిఆర్ఎస్ హయంలో ఇబ్రహీంపట్నం నియోజక వర్గం అభివృద్ధి పూర్తిగ కుంటుపడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి కేటాయించాలన్నారు. హైదరాబాద్ నగరానికి కూత వేటు దూరంలో ఉన్న అభివృద్ధికి మాత్రం ఈ ప్రాంతం ఆమడ దూరంలో ఉందని వాపోయారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం నియోజకవర్గం అభివృద్ధికి పాలకులు చొరవ చూపకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇబ్రహీంపట్నం అభివృద్ధి కేవలం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తోనే సాధ్యమన్నారు. అధిష్టానం దీనిని గుర్తించి వెంటనే ఎమ్మెల్యే కి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా నుండి ఎమ్మెల్యేకి మంత్రి పదవి కేటాయించి జిల్లా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని కోరారు.

# దొడ్డి అశోక్ మరణం ఆత్మహత్య కాదుకాంగ్రెస్ ప్రభుత్వం చేసినహత్య

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి రెడ్డి(బంటి)



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని చింతపట్ల గ్రామానికి చెందిన దొడ్డి అశోక్ పేరు ఫస్ట్ లిస్టులో కాంగ్రెస్ ప్రభుత్వం తరపున ఇందిరమ్మ ఇల్లుకు అర్హుడిగా ఎంపికయ్యారనీ మబ్బెపెట్టి,తరువాత ఆయన పేరు లిస్టు నుంచి తొలగించడంతో తీవ్ర మనోవేదనకు గురైయ్యారని, ఇదే కారణంగా ఆయన మరణానికి దారితీసిందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇది ఆత్మహత్య కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే జరిగిన హత్య అని ఆయన వ్యాఖ్యానించారు. అశోక్ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు కల్పించడంతో పాటు, తగిన న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.వివిధ కార్యక్రమాల నిమిత్తం ప్రస్తుతం అమెరికాలో ఉన్న ప్రశాంత్ కుమార్ రెడ్డి , తిరిగి వచ్చాక అశోక్ కుటుంబాన్ని వ్యక్తిగతంగా పరామర్శించి, బిఆర్ఎస్ పార్టీ తరపున అన్నివిధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు



# గున్ గల్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇండ్లకు శంకుస్థాపన

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:రంగారెడ్డి జిల్లా యాచారం మండలం పరిధిలోని గున్ గల్ గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు శంకుస్థాపన కార్యక్రమంలో లబ్ధిదారుల ఇళ్లకు ముగ్గు పోసి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో యాచారం ఎం పి ఓ ,హౌసింగ్ ఏఈ రామచంద్రయ్యా, పంచాయతీ కార్యదర్శి శోభా రాణి, మాజీ వైస్ ఎంపీపీలు గజ్జి రామకృష్ణ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బాసాని బుచ్చిరెడ్డి, మచ్చ లక్ష్మణ్, కన్నారెడ్డి, ప్రశాంత్ రెడ్డి, రాకేష్,మహేష్,రాజు,చంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామ పంచాయతీ సభ్యులు పాల్గొనారు.

# మామిడికాయ ఒరుగుతో వ్యాపారం చేస్తూ లాభాలు పొందుతున్న యువకులు

**కర్ణాటకలోని బెంగలూరు నుంచి కాయల దిగుమతి**

**ఒరుగు ఎగుమతులతో లాభార్జన**

**పల్లె జనానికి ఉపాధి కల్పిస్తున్న యువకులు**



మన సాక్షి గొంతుకచౌడాపూర్:సీజనల్ గా ప్రకృతి ఇచ్చే వరాల్లో మామిడి ఒకటి.మామిడికాయలనే ఉపాధిగా మార్చుకున్నారు.మండల పరిధిలోని కన్మాన్ కల్వ గ్రామ యువకులు వేసవికాలంలో దాదాపు రెండు నెలలుగా సాగే మామిడికాయ సీజన్ లో భాగంగా ఒరుగు ఉపాధి అవకాశాన్ని ఎంచుకొని గ్రామీణ ప్రజలకు ప్రధానంగా మహిళలకు ఒరుగు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ తక్కువ పెట్టుబడి తో లాభార్జన పొందుతున్నారు.మామిడికాయలను కోసి ముక్కలుగా చేసి జాగ్రత్తగా ఎండబెట్టి ఒరుగు తయారుచేస్తున్నారు.

## యువకుల ఆలోచనతో గ్రామస్తులకు ఉపాధి

గ్రామస్తులకు ఒరుగు ఉపాధి ద్వారా దాదాపు రెండు నెలలు వారి గ్రామంలోనే ఉపాధి అవకాశాలు లభిస్తూ,ఆదాయాన్ని పొందుతున్నారు.ఉపాధి హామీ పనులకు వెళ్లేవారు కూడా ఈ రెండు నెలలు మామిడికాయ ఒరుగు పై ఆసక్తి చూపుతున్నారు.ఈ ఉపాధి కూలీలకు డబ్బులు సకాలంలో అందుతాయి.ఈ ఉపాధి అవకాశం మహిళలకు ఎంతో ఉపయోగపడుతుంది.సీజన్ ముగిసే వరకు ఒక వ్యక్తి 30 నుంచి 50 వేల వరకు సంపాదించుకుంటారు.

## రూ.40 వేల నుంచి 60 వేల వరకు ఆదాయం



ఒరుగు తయారికి అవసరమైన మామిడికాయలను కర్ణాటకలోని బెంగళూరు తదితర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు.మామిడికాయ నుంచి ముక్కలుగా కట్ చేసి ఆరబెట్టి,బాగా ఎండిన తర్వాత జాగ్రత్తగా వర్షం పడకుండా కాపాడుకొని ఎగుమతి చేస్తున్నారు.స్థానికంగా మార్కెట్ సదుపాయం లేకపోవడంతో ఒరుగు ను నిజమాబాద్ తీసుకెళ్లి విక్రయిస్తున్నారు.కొన్నిసార్లు హైదరాబాద్ మార్కెట్లో కూడా విక్రయిస్తుంటారు.

## స్వయం ఉపాధి పై దృష్టి

స్వయం ఉపాధిగా ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలి.ఈ సీజన్ మామిడి ఒరుగు తో గ్రామంలోని ప్రతి ఒక్కరికి పని దొరుకుతుంది.సకాలంలో వచ్చే డబ్బులతో కుటుంబ అవసరాలు తీర్చుకోడానికి ఎంతో దోహదపడుతున్నాయి.ఈ ఉపాధి మహిళలకు ఎంతో ఉపయోగపడుతుంది.

**శ్రీనివాసులు,కన్మాన్ కల్వ**

ఈ రెండు నెలలు సాగే మామిడికాయ ఒరుగు వల్ల ఉపాధి అవకాశాలు ఉన్నచోటే పని దొరుకుతుంది.ఈ ఒరుగు తయారీ వలన ప్రతి ఒక్కరికి పని అవకాశాలు లభిస్తుంది.సకాలంలో అందే డబ్బులతో కుటుంబ అవసరాలను తీర్చుకోడానికి ఎంతో ఉపయోగపడుతున్నాయి.

**గ్రామస్థులు,కన్మాన్ కల్వ**